సంఘముల రిజిస్ట్రారు వారి కార్యాలయము
కరీంనగర్

# OFFICE OF THE REGISTRAR OF SOCIETIES
# KARIMNAGAR.

# Certificate of Registration

## రిజిస్ట్రేషను ధృవపత్రము

( 200.................లో.................వ నెంబరు )

( No. 842 OF 2008 )

ఆంధ్రప్రదేశ్ సంఘముల రిజిస్ట్రేషను చట్టము క్రీ.శ. 2001వ సం॥ (35/2001 చట్టము )

క్రింద..................................................

నేడు రిజిస్టరు అయినదని యిందు మూలముగా ధృవపరచడమైనది.

I hereby certify that Jammikunta Spandana Ordham Voluntary Organization Jammikunta H.No.2-4/1, Vill: KanipartHy Mdl: Kamalapur Dist: Karimnagar is this day registered under the Andhra Pradesh Societies Registration Act, 2001 AD (Act. No. 35 of 2001)

నా సంతకము. మొహరుతో.................వ సంవత్సరం.................

మాసము.................తేదిన మంజూరు చేయడమైనది.

Given under my hand and seal at Karimnagar this the 17th Day of October TWO THOUSAND AND Eight

OFFICE SEAL

17/10/08

సంఘముల రిజిస్ట్రారు
REGISTRAR OF SOCIETIES

# తెలంగాణ రాష్ట్ర అవతరణ సంబరం : కరీంనగర్ జిల్లా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణ
రాష్ట్ర అవతరణ ఉత్సవం
2015 జూన్ 2 నుండి 7 వ తేది వరకు

తేది 02-06-2015 నుండి 07-06-2015 వరకు

## ప్రశంసా పత్రము

శ్రీమతి / శ్రీ / కుమారి ......స్పందన ఆర్ఫన్ వాలంటరీ...... తండ్రి ......ఆర్గనైజేషన్...... గ్రామం ......కొత్తపల్లి......

మండలం ......జమ్మికుంట...... గారికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో

నిర్వహించబడిన తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల సందర్భంగా ......ఉత్తమ N.G.O గా...... మీరు చూపిన విశేష ప్రతిభకు

గాను ప్రశంసాపూర్వకంగా అందజేయనైనది.

కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్
కరీంనగర్.

రి.నెం. 842/2008

# స్పందన అనాథ స్వచ్ఛంద సేవా సంస్థ

కొత్తపెల్లి-జమ్మికుంట, జి॥ కరీంనగర్
సెల్: 9652091292, 9502372768.

**తేది: 24-10-2008 నాడు శ్రీ ఈటెల రాజేందర్ హుజూరాబాద్ M.L.A. గారి చేత ప్రారంభించిన నాటి చిత్రం**



## అనాధలను ఆదరించాలనె హృదయ స్పందన కలిగిన సందర్భం :

తేది: 1983 హైధరాబాద్‌లో నేను చదువుకునే రోజుల్లో ఇక్కడ వీధి బాలలు యాచక పిల్లలు అనాధ బాల, బాలికలు, బాలకర్మికులు, ఇంకా ఎందరో ప్లాట్‌ఫామ్స్,రౌండ్‌పార్క్స్, రైల్వే మరియు బస్ స్టేషన్స్, హోటల్స్, ఇలా అనేక ప్రదేశాల్లో స్నానం లేక మాసిన ఒల్లు, చిరిగిన దుస్తులు జడలు కట్టుకున్న జుట్టు ,చాలి చాలని తిండి వెన్నుకు అంటుకు పోయిన పొట్ట ఇలా అనేక రూపాల్లో మనస్సుకు కనిపించేవారు, అప్పుడు నిజంగా దుఖః ఆపుకోలేనంత బాద కలిగేది నగటు మనిషిగా పుట్టినందుకు ఎప్పటికైన ఇలాంటి వాల్ల కోసం ఆశ్రమం ఏర్పాటుచేసి విడిగా నావంతు సహాయంగా అనాధ బాల, బాలికల జీవిథాల్లో వెలుగు నింపాలని స్పందించిన హృదయంతో నేడు 35మంది అనాధలకు ఆశ్రమం ఏర్పాటుచేసి విధ్యా, వైధ్యం, భోజనంతో పాటుగా ఉపాది అవకాశాలను కల్పిస్తున్నాము, అని చెప్పడానికి సంతోషిస్తున్నాము...!

2)

జై శ్రీరాం! ఓం సాయిరాం!!



తేది : 22-7-2009 నాడు ఆశ్రమంలోని పిల్లలందరికి స్కూల్ బట్టలు , బ్యాగులు, పుస్తకాలు, బూట్లు వితరణ చేస్తున్ననాటి చిత్రం లో **శ్రీ పరిపాటి రవిందర్ రెడ్డి గారు**

## —— నిత్య-సత్యాలు ——

1) వంద కోట్లకు అధిపతులైన ఒక నిముషం ఆయుష్షు కొనలేరు.
2) వంద మంది డాక్టర్లు వెంటవున్న చావును ఎవ్వరు ఆపలేరు.
3) కోటి, కోట్లకు వారసులైన ఊపిరి పోగానే ఊరి చివర వదేస్తారు.
4) ప్రపంచానికంతటికి అధిపతులం అయిన మన ఆయుష్షుకు అధిపతులం కాలేము.
5) లక్షలు, కోట్లు ఉన్నాయని మురిసిపోవద్దు అవేవి మృత్యువును తప్పించవు.
6) మనం తిన్నది మట్టిపాలు, ఇతరులకు ఇచ్చినది మనపాలు.
7) మనం దాచుకున్నది దోచబడును, ఇతరులకు సహాయపడింది మనకుమంచితనం అనే బ్యాంక్ ఖాతాలో జమౌతుంది.
8) భోగాలకు ఖర్చు చేసి రోగాలు తెచ్చుకోవద్దు, మంచి పనులకు ఖర్చుచేసి పుణ్యాలను పెంచుకో, ఆపుణ్యమే మన రాతను మార్చును.

3)

జై శ్రీరాం! ఓం సాయిరాం!!

ఏందరో మహానుభావులు!
అందరికి వందనములు!!

తేది: 22-11-2010 నాడు S.R.S.P. డిపార్ట్‌మెంట్ ధరూర్ క్యాంప్ జగిత్యాలకు చెందిన ఉద్యోగులు **స్పందన** అనాధ ఆశ్రమంలోని పిల్లల అవసరాలకై నిర్వాహకులకు ఆర్థిక సహాయం అందిస్తున్న నాటి చిత్రం



## —— ప్రకృతిని గమనించినట్లైతే ——

ఏప్రతిఫలం ఆశించకుండ వృక్షాలు పండ్లను, మరియు నీడ నిస్తున్నాయో నదులు ప్రవహిస్తు జీవకోటికి ఆకలి దప్పికలు తీరుస్తున్నాయో పశువులు గడ్డి తిని పాలిస్తున్నాయో అలాగే ఈ మానవ సమాజంనుదైతే సుఖ సంతోషాలు, భోగ భాగ్యాలను పొందుతున్నావో ఆ మానవ సమాజంలో గల నిస్సాహయులైన అనాథ, అభాగ్యుల అవసరాన్ని గుర్తించి నీకు తోచినంతలో వారికి సహకరించగలిగితె కృతజ్ఞత పూర్వకంగా ఈ సమాజానికి చేసే నిజమైన సేవె అవుతుంది.

4)

జై శ్రీరాం! ఓం సాయిరాం!!

తేది : 2011 ఉగాది పండగ శుభ సందర్భంగా స్పందన అనాథ ఆశ్రమంలోని బాల బాలికలందరికి సామూహిక జన్మదిన వేడుకలు జరిపి కేక్ కట్ చేసి కొత్త దుస్తులు పండ్లు స్వీట్లు పంపిణి చేసిన ఫోటో, జమ్మికుంట S.I. శ్రీ B. శ్రీనివాస్ గారు




## అనాధ చిన్నారులకు సహాయం అందించు విధానం

1) బాలుడు లేద బాలిక భోజనం, చదువు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఒక సంవత్సరమునకు రూ॥ 15.000/-
2) శుభ కార్యముల సందర్భముగా ఒకరోజు భోజనం నిమిత్తం పుట్టినరోజు మొదలగు శుభ సందర్భములలో ఏక మొత్తముగా (డిపాజిట్) రూ॥ 15,000/- లేద సంవత్సరములలో ఒకరోజుకు రూ॥ 15,00/-
3) జ్ఞాపకార్థ కార్యక్రమములకు ఒకరోజు భోజన నిమిత్తం ఏక మొత్తముగా డిపాజిట్ రూ॥ 15,000 లేద సంవత్సరములో ఒకరోజుకు రూ॥ 15,00/-
4) ప్రస్తుతం అద్దె భవనం ఈ అనాధలకు శాశ్వత ఆశ్రమ భవణ నిర్మాణానికి దాతలు ధన,వస్తువు రూపేన సహకరించి ఈ చిన్నారులకు కనిపించే దేవుళ్ళు అవుతారని కృతజ్ఞతహృదయంతో అర్థిస్తున్నాము......



ఆశ్రమములోని చిన్నారులు ప్రతిరోజు ధ్యానం చేస్తున్న దృష్యం



ఆశ్రమములోని చిన్నారులకు రోజు చదువు చేపుతున్న
జి. శోభరాణి.



కొత్తపల్లి-జమ్మికుంట ఆశ్రమములో
రాఖీలు కడుతున్న చిన్నరులు

జై శ్రీరాం! ఓం సాయిరాం!!

మానవ సేవే మాధవ సేవ
అనే దానికి నిజమైన అర్థం
నిస్సహాయులైన అనాధలకు
వృద్ధులకు చేసే సేవే......!
దాతల సహాయం!
అనాధలకు ప్రాణం!!



తేది : 15-8-2009 నాడు C.I. నాగేశ్వరి జమ్మికుంట గారు
ఆశ్రయములోని పిల్లలందరికి దుస్తులు, పంపిణి చేసిన నాటి చిత్రం



ఆశ్రమములోని అమ్మయికి సపర్యలు చేస్తున్న నిర్వాహకురాలు
G. శోభరాణి

ఈ ముద్రణకు హార్థిక సహాయం అందించిన దాతలు:
డా॥ సత్యం-సావిత్రి గార్లు

# అనాథలకు అమ్మానాన్న




ఆశ్రమంలోని పిల్లలతో వీరస్వామి-శోభారాణి

- అభాగ్యులను చేరదీస్తున్న దంపతులు
- దాతల సాయంతో విద్యాబుద్ధులు
- ఎనిమిదేళ్లుగా 'స్పందన స్వచ్ఛంద సంస్థ' నిర్వహణ
- ఇప్పటివరకు 30 మంది చేరదీత



విద్యార్థికి జడేస్తున్న శోభారాణి

**జమ్మికుంట రూరల్ :** కన్నవాళ్లను కోల్పోయి అనాథలుగా మిగిలిన వారికి అమ్మానాన్నలవుతున్నారీ దంపతులు. విధి వంచితులను అక్కున చేర్చుకొని ఆప్యాయత పంచుతున్నారు. ఎనిమిదేళ్లుగా 'స్పందన స్వచ్ఛంద సంస్థ' నిర్వహిస్తూ ఇప్పటివరకు 30మందిని చేరదీశారు.

కమలాపూర్ మండలం కానిపర్తికి చెందిన గోపరాజు వీరస్వామి తాను చదువుకునే రోజుల్లో వీధుల్లో తిరిగే అనాథ పిల్లలను చూసి చలించిపోయేవారు. వారికి ఏదైనా చేయాలని తపన పడేవారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతే ఉండడంతో కొంతకాలం గల్ఫ్ వెళ్లి అక్కడ సేల్స్‌మన్‌గా పని చేశారు. స్వదేశం వచ్చాక 1997లో కమలాపూర్‌కు చెందిన శోభారాణిని ప్రేమవివాహం చేసుకున్నాడు. అనంతరం ఇద్దరూ కలిసి జమ్మికుంట మండలం కొత్తపల్లిలో 2008, అక్టోబర్ 24న ఏడుగురు పిల్లలను చేరదీసి 'స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ'ను స్థాపించారు. ఎనిమిదేళ్లుగా 30 మంది బాలబాలికలకు ఆశ్రయం కల్పించి అన్నీతామై సేవచేస్తున్నారు. దాతల సాయంతో విద్యాబుద్ధులూ నేర్పిస్తూ వారి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారు. సంస్థలో ప్రస్తుతం కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నల్లొండ జిల్లాల పిల్లలు ఆశ్రయం పొందుతున్నారు.

వీరాస్వామి, శోభారాణి దంపతులు రూ.4లక్షలు వెచ్చించి అద్దె గదుల్లో ఆశ్రమాన్ని నిర్వహిస్తుండగా పిల్లలు కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. కొందరు పిల్లల ప్రతిభను గుర్తించిన జమ్మికుంటలోని పలు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఉదారతతో ఉచిత విద్యనందిస్తున్నాయి.



మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న వీరస్వామి

## టీచర్‌నవుతా..



మాది ఆదిలాబాద్ జిల్లా రెబ్బెన మండలం జక్కుపల్లి. మాది పేద కుటుంబం. అమ్మ లక్ష్మీబాయి కరెంట్ షాక్‌తో చనిపోయింది. నాన్న శంకర్ రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. నేను కూలీగా చేస్తుంటే ఈ సంస్థే నాకు ఆశ్రయం కల్పించి చదివిస్తున్నది. బాగా చదివి టీచర్‌నావుతా. - పి.శిరీష

## అమ్మానాన్నల్లాగే..



మాది ఓదెల మండలం కొలనూర్. మా అమ్మానాన్న చనిపోయారు. నాతో పాటు మా ఇద్దరు అన్నలూ ఇదే ఆశ్రమంలో ఉండి చదువుకుంటున్నం. ఆశ్రమ నిర్వాహకులు వీరస్వామి, శోభారాణి సొంత తల్లిదండ్రుల్లా చూసుకుంటున్నారు. - దేవరకొండ భవాని

## రుణపడి ఉంటం



ఆర్థిక ఇబ్బందులతో మా అమ్మానాన్న ఆత్మహత్య చేసుకున్నరు. మేము ఇద్దరం అన్నదమ్ములం ఇక్కన్నే ఉండి చదువుకుంటున్నం. అన్న హరీశ్ జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చదువుతున్నాడు. నేను ఎనిమిదో తరగతి చదువుతున్నా. మమ్మల్ని చదివిస్తున్న నిర్వాహకులకు ఎప్పుడూ రుణపడి ఉంటం. - నిరుకొండ కల్యాణ్



రీచార్జి గుంత గురించి కలెక్టర్‌కు వివరిస్తున్న నాబార్డు ఏజీఎం డాక్టర్ రవిబాబు

(కరీంనగర్, నమస్తే తెలంగాణ)

ఇప్పటివరకు వ్యవసాయ భూముల్లో బోరుబావులు తవ్వి, అందులోంచి నీటిని వాడుకోవడమే చూశాం.. కానీ ఎండిపోయిన బోర్లలో నీటిని ఇంకించి వాటికి ప్రాణం పోయడం ఎప్పుడైనా కన్నామా..? ఇలాంటి సరికొత్త ప్రయోగానికి జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) శ్రీకారం చుట్టింది. వట్టిపోయిన, అగిఆగి నడుస్తున్న బోర్ల చుట్టూ రీచార్జి గుంతలు తవ్వి, తిరిగి వినియోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నది, కొత్త బోర్లకూ ఈ విధానం మంచిదని నొక్కి చెబుతున్నది. వీటిని ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్ నీతూ కుమారి ప్రసాద్, ఉపాధి హామీ పథకంలో చేర్చే ప్రయత్నాల్లో ఉన్నారు. వ్యక్తిగతంగా నిర్మించుకునే రైతులకు బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని నాబార్డ్ ఏజీఎం డాక్టర్ రవిబాబు స్పష్టం చేస్తున్నారు. ఏదేమైనా ఈ వర్షాకాలంలో బోర్లను రీచార్జి చేసుకుంటే మేలని సూచిస్తున్నారు.



కేసింగ్ పైపునకు రంధ్రాలు వేస్తున్న సిబ్బంది

### 60శాతం మంది రైతులకు భూగర్భ జలాలే ఆధారం

జిల్లాలో 60 శాతానికి పైగా రైతులు భూగర్భ జలాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. జిల్లాలో సుమారు 3 లక్షల దాకా బోరు బావులు ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో సగానికిపైగా బోర్లు ఆగుతూఆగుతూ పోస్తున్నాయనీ, లక్షకుపైగా బోర్లు పాక్షికంగానో, పూర్తిగానో ఎండిపోయి ఉన్నాయని భావిస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ భూగర్భ జలాలను విరివిగా వాడుతుండంతో బోర్లు అడుగంటుతున్నాయి. గడిచిన రెండేళ్లలో భూగర్భ జలాలు మరింత లోతుకు పడిపోయాయి. దీంతో రైతులు రూ.లక్షల్లో ఖర్చుచేసి కొత్తబోర్లు తవ్వుకుంటున్నా నీళ్లు రాని దుస్థితి నెలకొంది. జిల్లాలోని మెట్ట ప్రాంత రైతులు ఇలాంటి పరిస్థితిని ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సుస్థిర సాగు నీటి వసతి కల్పించేందుకు 'నాబార్డ్' బోర్ల రీచార్జి పేరిట సరికొత్త ప్రయోగానికి తెరతీసింది. సహాయ ఎన్‌జీఓ సీఈఓ రాజ్‌కమల్‌రెడ్డి, సతత హరిత స్వచ్ఛంద సంస్థలతో కలిసి జిల్లాలో ఎండిపోయిన, ఆగుతూ పోస్తున్న బోరు బావులకు జీవం పోసే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. అత్యంత కరువు పీడిత మండలాలైన



స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభిస్తున్న మంత్రి ఈటెల



బట్టలు పంపిణీ చేస్తున్న ఎస్వి శ్రీనివాస్



విద్యార్థినికి జడ వేస్తూ..

# అపూర్వ 'స్పందన'

జమ్మికుంట మండలం కొత్తపల్లి గ్రామంలో 2008లో ఏర్పడ్డ 'స్పందన' స్వచ్ఛంద సేవా సంస్థ ఏడుగురు పిల్లలతో మొదలై ప్రస్తుతం 30మందిని అక్కునచేర్చుకుంది. ఎవరూ లేని అనాథలను ఆదరిస్తూ అమృత హస్తాన్నందిస్తోంది.

- టీ మీడియా, జమ్మికుంట రూరల్

కమలాపూర్ మండలం కానిపర్తికి చెందిన గోపరాజు వీరస్వామిది వ్యవసాయ కుటుంబం. స్వగ్రామంలోనే ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించి హైదరాబాద్ వెళ్లాడు. అక్కడ ఇంటర్ చదువుతూ స్వయం ఉపాధితో జీవనం సాగించాడు. అక్కడ వీధుల్లో భిక్షమెత్తుకుంటూ తిరిగే అనాథ పిల్లలను చూసి చలించిపోయాడు. ఏదో విధంగా అలాంటివారికి సాయం చేయాలన్న తపనతో తన సంపాదనతో ఓ అనాథాశ్రమాన్ని ఏర్పాటు చేయాలని భావించాడు. 1987లో ఉపాధి కోసం దుబాయ్ వెళ్లిన వీరస్వామి, 1995లో స్వగ్రామం వచ్చాడు. తాను సంపాదించిన డబ్బుతోనే సామాజిక సేవకు శ్రీకారం చుట్టాడు. 1997లో కమలాపూర్‌కు చెందిన శోభారాణిని ప్రేమ వివాహం చేసుకొని వరంగల్‌లో ఉన్నాడు. భార్యతో కలిసి జమ్మికుంట మండలం కొత్తపల్లిలో 2008, అక్టోబర్ 24న ఏడుగురు పిల్లలను చేరదీసి 'స్పందన' స్వచ్ఛంద సేవా సంస్థ పేరిట అనాథాశ్రమాన్ని నెలకొల్పాడు. ఓ ఇల్లు అద్దెకు తీసుకొని పిల్లను అక్కునచేర్చుకోవడం ప్రారంభించాడు. దిక్కూమొక్కు లేని అభాగ్యులను చేర్చుకుంటూ, సొంత ఖర్చులతో వసతి, విద్య, భోజనం సౌకర్యాలు కల్పిస్తూ వారి ఉజ్వల భవిష్యత్‌కు పాటుపడుతున్నారు. ఏడుగురు పిల్లలతో మొదలైన ఈ సంస్థలో ప్రస్తుతం 30మంది పిల్లలు ఆశ్రయం పొందుతున్నారు. ఐదేళ్లలో ఎనిమిది మంది పిల్లలు పదో తరగతి దాకా చదువుకొని వెళ్లారు.



విద్యార్థికి స్నానం చేయిస్తున్న శోభారాణి

సంస్థ నిర్వహణ భారం కావడంతో దాతలు పరిపాటి రవీందర్‌రెడ్డి, డాక్టర్ హేమలత, డాక్టర్ శిల్ప, డాక్టర్ అంకూస్, డాక్టర్ సత్యం సావిత్రి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేశిని కేదారి, బచ్చు బ్రదర్స్, యాద కృష్ణమూర్తి, అకుల రాజయ్య నిత్యావసరాలు, దుస్తులు, వంట సామగ్రి, పుస్తకాలు అందజేశారు. ఇంటి అద్దెకు కూడా వారు విరాళిస్తున్నట్లు వీరస్వామి తెలిపాడు. ప్రస్తుతం ఇందులో ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్లగొండ జిల్లాకు చెందిన పిల్లలున్నారు. ప్రస్తుతం అద్దె గదుల్లో ఆశ్రమం కొనసాగుతుండగా, పిల్లలు కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. ప్రతిభ చూపినవారికి పలు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఉచితంగా విద్యనందిస్తున్నాయి.

## నేనూ సేవా సంస్థ ఏర్పాటు చేస్తా



మా నాన్న రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. అమ్మ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుంది. నన్ను చూసుకునేవారెవరూ లేరు. వీరే నన్ను అక్కునచేర్చుకుని విద్యాబుద్ధులు చెప్పిస్తున్నారు. నేను బాగా చదివి నాలాంటి అనాథ పిల్లల కోసం సేవా సంస్థ ఏర్పాటు చేస్తా.

-టీ రమ్య

## ఎవరికీ ఇలాంటి కష్టాలు రావొద్దు



మా తల్లిదండ్రులిద్దరూ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నారు. మేము ఇద్దరం అన్నదమ్ములం. ఇక్కన్నే చదువుకుంటున్నాం. మా అన్న హరీష్ జగిత్యాల పాలిటెక్నిక్ కాలేజీలో చేరాడు. నేను తొమ్మిదో తరగతి చదువుతున్నా. మమ్మల్ని చదివిస్తున్న వీళ్లకు ఎప్పుడూ రుణపడి ఉంటాం.

- నిరుకొండ కల్యాణ్

## దాతలు ముందుకు రావాలి



స్పందన స్వచ్ఛంద సేవా సంస్థలో ఆరేళ్లుగా 30మంది విద్యార్థులకు సేవలందిస్తున్నాం. ప్రస్తుతం నిధుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ప్రభుత్వం స్పందించి స్థలాన్ని కేటాయించాలి. దాతలు ముందుకొచ్చి సహకారమందిస్తే మరింత మంది ఆకలి తీరుతుంది. ఎవరైనా పది నుంచి 15ఏళ్ల లోపు పిల్లలు అనాథలుగా ఉంటే మా సంస్థలో చేర్పించండి. మా ఫోన్ నంబర్లు 96520191292, 9502372768.

-గోపరాజు వీరస్వామి, శోభారాణి, నిర్వాహకుల

## మా తల్లిదండ్రులు వీరే



మాది ఆదిలాబాద్ జిల్లా రెబ్బన మండలం జక్కుపల్లి. మా నాన్న రోడ్డు ప్రమాదంలో, అమ్మ కరెంటు షాక్‌తో చనిపోయారు. నేను కాల్వశ్రీరాంపూర్ మండలం మల్యాలకు వచ్చి కూలి పనులు చేస్తుండగా ఈ సంస్థ నాకు ఆశ్రయం కల్పించి విద్యాబోధన కూడా అందిస్తోంది. నాకు తల్లిదం







# అనాథపిల్లలే.. అన్నింట్లో ముందే!!



అనాథపిల్లలతో నిర్వాహకులు వీరస్వామి, శోభారాణి

జమ్మికుంట గ్రామీణం

వారంతా అమ్మానాన్నలేని అనాథలు..విధి ఆడిన నాటకంలో అనాథలయ్యారు. మేమున్నాంటూ ఐదేళ్లుగా జమ్మికుంట మండలం కొత్తపల్లిలోని స్పందన అనాథ ఆశ్రమ నిర్వాహకులు అండగా నిలిచారు. పలు ప్రాంతాలకు చెందిన 33 మంది చిన్నారులను అక్కున చేర్చుకుని చేయూతనిస్తున్నారు. ఈ పిల్లలు కుటుంబ బాధలను అధిగమించి ప్రాంతాలు వేరైన తామంతా ఒక్కటేనంటూ అప్యాయతను పంచుకుంటున్నారు. ఇంతే కాదు తాము అన్నింట్లోనూ ముందేనని చాటుతున్నారు. ప్రాథమికస్థాయి నుంచే చదువతోపాటు చిత్రలేఖనం, ఆటా, పాటలతోపాటు కంప్యూటర్ నేర్చుకుంటున్నారు. ఆసక్తితో ప్రతిభను చాటుతున్న అనాథ పిల్లలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం

## పిల్లల ఉన్నతికే కృషి: ఆశ్రమ నిర్వాహకులు

పిల్లల ఉన్నతి కోసమే తాము కృషి చేస్తున్నామని నిర్వాహకులు గోపరాజు వీరస్వామి, శోభారాణిలు వెల్లడించారు. ఆశ్రమంలో ఉచితంగా అన్ని రకాలు వసతి కల్పించి వారి అభ్యున్నతికే తమ కుటుంబం చేయూతనిస్తుందని దాతల సహకారంతో సేవలు చేస్తున్నామన్నారు.

## కంప్యూటర్‌లో శిక్షణ పొందిన ప్రదీప్... హరీష్



తొమ్మిదో తరగతి నుంచి అనాథశ్రమంలోనే ఉంటూ గట్లనర్సింగాపూర్‌కు చెందిన నీలికొండ హరీష్ ఇంటర్ పూర్తిచేశాడు. తోటి విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన కల్పించగా ఆసక్తి ఉన్న వారికి ఆశ్రమంలోనే శిక్షణ ఇస్తున్నాడు. పాలానా వ్యవసాయ పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసినట్లు... అమ్మానాన్న లేని తనకు ఆశ్రమ నిర్వాహకుల చేయూతే తమ ఉన్నతి దోహదపడినట్లు హరీష్ వెల్లడించాడు.

## చిత్రలేఖనంలో సంతోష్ ప్రతిభ



కొలనూరుకు చెందిన దేవరకొండ సంతోష్ తండ్రి బందయ్య ఆత్మహత్య చేసుకోగా తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. ఆరో తరగతి నుంచి స్పందన అనాథాశ్రమంలో చేరాడు. సంతోష్ ప్రస్తుతం పదో తరగతి చదువుతుండగా చిత్రలేఖమంటే ఇష్టం. పట్టుదలతో సొంతంగా బొమ్మలు గీయడం నేర్చుకున్నాడు. అందివచ్చిన అవకాశాలతో పలు పోటీల్లో పాల్గొంటున్నాడు. గత సంవత్సరం జమ్మికుంటలో నిర్వహించిన హాయ్‌బుజ్జి పోటీలో పాల్గొని మండలస్థాయిలో తృతీయ బహుమతి పొందాడు. పల్లెవాతావరణం, రోజా పండుగలు, ప్రకృతి చిత్రాలను గీసి అబ్బురపరుస్తున్నాడు. చదువుతో పాటు చిత్రలేఖనం వలదంటున్నాడు సంతోష్.

## ప్రాథమిక స్థాయినుంచే కల్యాణ్ ప్రతిభ



గట్లనర్సింగపూర్‌కు చెందిన నీలికొండ కల్యాణ్ తల్లిదండ్రుల మృతితో రెండో తరగతి నుంచే అనాథ ఆశ్రమంలో ...డు. బొమ్మలు గీయడం అలవాటు చేసుకున్నాడు. ...ష్టంగా చిత్రలేఖనం చేస్తునే పలు పోటీల్లో పాల్గొన్నాడు. ఆరో తరగతి చదువుతున్న కల్యాణ్ తోటి పిల్లలకు బొమ్మలు గీయడం నేర్పుతున్నాడు. పలు పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రాలను పొందాడు.

## ఏడో తరగతిలో శిరీష ముందంజ



రెబ్బనకు చెందిన వేర శిరీష కొత్తపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువగా గత సంవత్సరం 'ఏ' ప్లస్‌లో ప్రథమంగా నిల్చింది. పాఠశాలల్లో అత్యధిక గ్రేడ్ పొందడం విశేషం. అనాథనైన తాను నాలుతో తరగతి నుంచి అనాథశ్రమంలో చదువుతున్నానని, పట్టుదలతో చదువును కొనసాగించి ఉన్నతస్థాయి కోసం ఇప్పటి నుంచే కృషి చేస్తానని వెల్లడించింది. ఆశ్రమంలో పిల్లలమంతా ప్రేమగా ఉంటూ విద్యతో పాటు పలు అంశాల్లో పోటీ పడుతున్నాం. నిర్వాహకులు, దాతల చేయూతతో జీవనం సాగుతుందని, పేదరికంలో ఉన్నా తాము లక్ష్యసాధనకు కృషి చేస్తామని వెల్లడించింది.

## చదువులో జయరాజ్ అగ్రగామి



సూర్యపేటకు చెందిన జయరాజ్ కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతుండగా ఐదో తరగతిలో ఏ ప్లస్ గ్రేడ్ పొందాడు. చెస్ ఆడటం ఇష్టం. రోజు పిల్లలతో ఆడుతున్నట్లు తెలిపాడు. క్యారంలో పాఠశాల స్థాయిలో ప్రథమ బహుమతి పొందాడు.

## చిన్నారులు... పాటల్లో ఫస్ట్



నాలుగోతరగతి చదువుతున్న చిన్నారులు గొల్లపల్లికి చెందిన సారిక, భవానిలు పాటల్లో ప్రతిభ కనపర్చి బహుమతిని అందుకున్నారు. ప్రాథమిక విద్యలోనే పట్టుదలతో పాటలు పాడి విజేతలుగా నిలవడం విశేషం. చదువుల్లోను ఎప్పుడు ప్రథమంగా నిల్చే వారు పట్టుదలతో ఉన్నతి సాధిస్తామంటున్నారు.

అనాథలకు అమ్మ..

# స్పందన ఆశ్రమం



వీరస్వామికి ఉత్తమ సేవ అవార్డు అందజేస్తున్న మంత్రి ఈటల రాజేందర్



స్పందన అనాథ ఆశ్రమంలోని విద్యార్థులు

వారంతా విధి వంచితులు. ఎక్కడెక్కడో పుట్టి స్పందన ఆశ్రమం నీడలో తలదాచుకున్నారు. ఇప్పుడు వారంతా తోబుట్టువులు. అనాథలకు ఏదైనా చేయాలనే ఒకరి సంకల్పమే వారికి ఆశ్రయమిచ్చింది. వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తోంది. సేవ చేసేందుకు సంకల్పం ఉంటే సరిపోతుందని చాటిచెడబుతున్నారు గోపరాజు వీరస్వామి, శోభారాణి దంపతులు.

జమ్మికుంట రూరల్ : కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామానికి చెందిన వీరస్వామి ఉన్నత విద్యాభ్యాసం హైదరాబాద్‌లో చేశారు. ఆ సమయంలో ట్రాఫిక్ సిగ్నల్స్, వీధుల్లో అడుక్కుంటూ దుర్భర జీవనం వెళ్లదీస్తున్న చిన్నారులను చూసి చలించిపోయారు. అలాంటి వారి కోసం ఏదైనా చేయాలని సంకల్పించుకున్నారు. 1987లో ఉపాధిని వెదుక్కుంటూ దుబాయికి వలస వెళ్లిన వీరస్వామి 1995 వరకు అక్కడే పని చేశారు. స్వగ్రామానికి తిరిగి వచ్చిన తర్వాత 1997లో కమలాపూర్ చెందిన శోభారాణిని ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి కుమారుడు, కుమార్తె సంతానం. వారితో పాటు మరికొంత మంది చిన్నారులను అక్కున చేర్చుకుని వారికి మంచి భవిష్యత్ కల్పించాలనే లక్ష్యంతో జమ్మికుంట మండలం కొత్తపల్లిలో 24 అక్టోబర్ 2008వ తేదీన స్పందన అనాథ బాలల ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు. మొదట్లో ఏడుగురు విద్యార్థులకు ఆశ్రయం కల్పించగా ఆ సంఖ్య ఇప్పుడు 81కి చేరుకుంది. ఆశ్రమ ప్రారంభంలో కాంగ్రెస్ సీనియర్ నేత పరిపాటి రవీందర్ రెడ్డి ఆర్థికంగా తోడ్పాటునందించారు. 2008 నుంచి 2014 వరకు వావిలాలకు చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ హేమలత ఆశ్రమ అద్దెను చెల్లించారు. 2014 నుంచి ఆశ్రమ నిర్వాహకులు స్వయంగా అద్దె చెల్లిస్తూ విద్యార్థుల పోషణభారాన్ని మోస్తున్నారు. జమ్మికుంటకు చెందిన డాక్టర్ సత్యం సావిత్రి దంపతులు ఆశ్రమ ప్రారంభం నుంచి విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తున్నారు. జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేశి కేదారి ఆశ్రమానికి అండగా నిలుస్తున్నారు. ఆశ్రమ నిర్వహణ మొత్తం దాతల సహకారంతోనే సాగుతోంది. ఎనిమిదేళ్లుగా ఎన్ని కష్టాలు ఎదురైనా వెరువకుండా ముందుకు సాగుతున్నారు వీరస్వామి దంపతులు. ఇప్పుడు ఆశ్రమ భవనం అద్దె నెలకు రూ.5 వేలు కాగా, విద్యార్థుల పోషణ, దుస్తులు, ఇతర అవసరాల కోసం అదనంగా మరో రూ.30 వేల వరకు ఖర్చవుతోంది. జమ్మికుంట ప్రాంతానికి చెందిన పలువురు తమ జన్మదినాలు, ఇతర సందర్భాలను ఆశ్రమ విద్యార్థులతో కలిసి జరుపుకున్న సందర్భాలు కోకొల్లలు. ఆశ్రమానికి స్థలం కేటాయించి, శాశ్వత భవనం నిర్మిస్తే భారం తగ్గుతుందని నిర్వాహకులతో పాటు విద్యార్థులు పలు పర్యాయాలు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. కొన్నాళ్ల క్రితం రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్‌ను సంప్రదించగా ఎన్ఆర్ఐల సహకారంతో భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ● ఉత్తమ సేవా పురస్కారం

తెలంగాణ ఆవిర్భావోత్సవం పురస్కరించుకుని స్పందన అనాథ ఆశ్రమ నిర్వాహకుడు వీరస్వామికి మండల స్థాయి ఉత్తమ సేవా పురస్కారం దక్కింది. మంత్రి ఈటెల రాజేందర్ రూ.10 వేల నగదు, జ్ఞాపిక, సర్టిఫికెట్‌తో సత్కరించారు.



## ఎంతమందినైనా అక్కున చేర్చుకుంటాం

**- గోపరాజు శోభారాణి, వీరస్వామి**

అనాథలకు సేవ చేయడంలో ఎంతో తృప్తి ఉంది. విద్యార్థి దశలో నాకున్న ఆలోచనలు అమలు చేస్తున్న. అనాథలు ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడితే అంతకు మించింది లేదు. ఆశ్రమంలో మరెంత మందినైనా చేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. దాతల సహకారంతోనే సేవలందిస్తున్నాం.

## ముగ్గురికి ఆశ్రమమే ఆశ్రయమిచ్చింది

**- పేర శిరీష, ఇంటర్ విద్యార్థిని, రాజేశ్, 9వ తరగతి, శ్రీలత, 8వ తరగతి**

మాది ఆదిలాబాద్ జిల్లా రెబ్బెన. మా అమ్మానాన్న చనిపోయిన తర్వాత ముగ్గురికీ ఆశ్రమమే ఆశ్రయమిచ్చింది. నాతో పాటు తమ్ముడు, చెల్లెలు ఇక్కడే ఉంటూ చదువుకుంటున్నాం. మా అమ్మానాన్న లేని లోటు తెలియకుండా చూసుకుంటున్నారు.




.842/2008)(N
SPANDANA ORPHAN
Voluntary Organization
SPANDANA
ORPHAN
Voluntary Organization
web:- www.spandanajammikunta.org
mail:- spandana.orphanhome@gmail.com
facebook id:- spandana orphan home
Kothapally, Jammikunta, Karimnagar (TS)
Cell: 9652091292, 9502372768
Flex Printing




ప్రభుత్వ డిగ్రీ కళాశాల








PLEASE DO
HELP FOR
ORPHAN
CHILDREN